# యద్భావం తద్భవతి

**యస్వీ జోగారావు**

నేను వచ్చిపోయాను
నిజంగానే వచ్చిపోయాను
ఒక అమావాస్య అర్ధరాత్రి
అప్పట్లో ఆ శేష శివరాత్రి
ఒక శివక్షేత్రంలో
ఆలయ ప్రాకారంలోపల ఒక మంటపం మీద
ఏకాంతంగా జాగరం చెయ్యాలని కూచుని
వదుతున్న పునీత పాటల్లో
సరిగా లింగోద్భవ సమయ ప్రాంతంలో
వచ్చిన ఒక విచిత్ర స్వప్నంలో
వచ్చిపోయాను నేను.

* * *

ఊర్ధ్వ లోకాల్లోకి తేలిపోతున్నాను.
ఎంతదూరం వెళ్ళినా ఏ లోకమూ కని పించడం లేదు
కాని ఊర్ధ్వముఖంగానే వెళుతున్నాను.
కిందికి చూసుకుంటూ వెళ్తున్నాను కాబట్టే నేనెంత ఊర్ధ్వంగా వెళుతున్నదీ తెలుస్తోంది నాకు.
రెక్కలు లేకుండానే ఎగిరిపోతున్నాను
విశాల వినీల విహాయసంలో—
అదుగో నీలాకాశ కాసారంలో
విగా కైలాసాకృతిమైన మినిమి తెంగల్లు
జల్లని మబ్బుల్లో ఏదో ఎర్రని గోళం—
శివుని చిచ్చర కంటికానుపు
చిరంజీవి మృత్యువు
నిత్య సౌభాగ్యవతిగా విచ్చినచావు.
అక్కడ ఏదో నల్లని పొగలు! నల్లని పొగల్లో ఎర్రని మంటలు!
ఆమె నమర్త సంతర్పణ వంటలు!
ఆ పొగలను ప్రసవించె సెగలను రగిలించే
కముకుకంపు గాడుపులు!
విస్తరిలిన మృత్యువు దిగుడుపు ధూపాలు!
అవి యేవో కర్కశ కోర దండస్వరాలు!
ఆమె భటుల చదివే దండకాలు!
ఆ సెగల భగభగల్లోంచి, పొగల భుగభుగల్లోంచి,
నాద్భుల గాభరాలోంచి, దండస్వర పరిమళ్లోంచి
ఎలాగో దూసుకుపోయాను నేను
అలా పోగా పోగా

అక్కడ మక్కడ నొక్కడ ఒక్కడి
వసంతాలు ప్రసవించిన
అతలు పుష్పవతులైన
ఉద్యానవనం!
నవపల్లవ నానా మాధవికాన నవనవో న్మేష భాసురం!
మలయ మరుత్తరంగ వలమాన పరాగ వకీ మళి బంధురం!
బహువిధ ఫలధళితం!
శుకపిక శారికా లాప ముఖరితం!
ఆరామ రామణీయకాని కంత ఆశ్చర్య పోలేదుగాని నేను మంచికి చెప్పకే ముత్య కెంపుగోడలాగున్న ఆరామ ప్రాకార మద్యాన్ని చూస్తూ విస్తుపోతున్నాను.
మృత్యుదేవత అంతఃపురం లాగున్న అక్కడి పరిత్యలోక ప్రమదావనం!
ప్రహరీగోడయే కాని అక్కడ ద్వార కవాటాలు లేవు ద్వారపాలకులసలే లేరు.
శుకపికా లాగంతుకు లందరికీ వందిమాగ ధుల్లాను స్వాగత వచనాలు పలుకుతు న్నాయి.
లోపల ప్రవేశించాను. వలువంకలా పరి కించాను. ఎవరూ లేరు. చరచర పరిక్రమిం చాను.
ప్రమదావన మధ్యంలో విద్యుద్దీపప్రభల్లో వెలిగిపోతోందొక సుందర ప్రాసాదరాజం!
అక్కడ వెటవరండాలో జనం క్రిక్కి రిసి వున్నారు. లోపల నాటకంలో కొడు సీను జరుగుతూవుంటే చూస్తున్న ప్రేక్షకు ల్లాగు కిటికీలదగ్గర నిలబడివున్నారు కొందరు. కొందరు ముద్దాయిల్లాగు అక్కడా అక్కడా స్తంభాలకు చేరబడి దీనంగా కూచుని వున్నారు. అందులో నే నెరిగినవాళ్ళు చాలామంది కనిపించారు—భక్తశిఖామణి సీనయ్య, సచ్చిదానంద స్వామీజీ, కవికండి శ్రీకండ సుబ్బారాయుడుగారు, ప్రొఫెసర్ కోరిక, కుటుంబరావు కవిగారి సతీమణి శేషమ్మ, గంగాభాగీరథీ సమానురాలు మంగ తాయారమ్మ వగైరా వగైరా...
లోపల సర్వాంగ సుందరంగా అలంక రించబడిన విశాలమైన దర్బారు. ఆ మధ్యలో ఉన్నత వేదికమీద ఒక పెద్ద సింహాసనం. అందులో సమవర్తి సౌమ్యమూర్తి యొక్క చిత్రాధిపతి వేత్రంలా వెలిగిపోతున్నాడు. అతని కొత్త ప్రక్కనాటుగా ఒక పెద్ద అరలపెట్టె ముందుపాపపుణ్యాల చిట్టాలు, భద్యకవిలె పెట్టుకుని అతని అమాత్య శేఖరుడు కూచున్నాడు. అమాత్య సమక్షాన దండధరు లిద్దరు భటులు ముద్దాయి లొక్కొక్కరినే లోపల పోజరు పెడుతున్నారు. చకచక విచారణ సాగుతోంది.
ప్రభువు లావేళ ముద్దాయి లొకరొకరినే వాళ్ళ సంగతేమిటో, వాళ్ళ తీరని కోరిక లేమిటో, వాళ్ళ పునర్జన్మాకాంక్ష లేమిటో కనుక్కుని మరీ పరిష్కరిస్తున్నారు కేసులు— సరదాగా, సరసంగా.

* * *

"భక్తశిఖామణి సీనయ్యా"—
"చిత్తం చిత్తం" అంటూ చేతో చేతా చితారూ చిడతలూ పట్టుకుని రాంభజన ధణు తెగరకొడుతూ ఒక వంగవామాల వాలకం ప్రవేశించింది. వచ్చినవాడు భక్త శిఖామణి సీనయ్య.
"ఏమోయ్ సీనయ్యా! నీకేం కావాలి?"
"నాకు మోక్షం ప్రసాదించండి ప్రభూ!"
"ఏ కోరికా లేనివాళ్ళకే మోక్షం"
"చిత్తం. నాకు మోక్షవాంఛ తప్పితే మరే కోరికా లేదండి"
"ఏ కోరికా లేనివాళ్ళకే మోక్షం ఇస్తా మన్నాం కాబట్టి నువ్వీ వేషం వేస్తున్నావు."
"రామరామా! రాముడి వేషం వెయ్య నప్పటికీ అనతెల శ్రీమన్నారాయణమూర్తి సాక్షిగా చెబుతున్నాను నాకు మోక్ష వాంఛ తప్ప నసేమిరా మరే కోరికా లేదన్నాడు సీనయ్య అంచనుగా.
"మరి మోక్షాన్ని కోరడం అదీ కోరిక గదుటయ్యా?"
'ఉదాత్తులైన కోరిక లుండవచ్చని సెలవిచ్చారు మా గురువులు.'
'మీ గురు వెవరు?'
'శ్రీమత్సచ్చిదానందస్వామీజీ.'
'ఆ పేరుగల స్వాములు చాలామంది వున్నారే!'
చిలం పదిలో క్రితం మావూళ్ళో సరిగ్గా శ్రీరామనవమినాడు మిథునలగ్నంలో రామ

కోవెల వెనకోలిలవున్న కల్లుపాకలో కపాల మోక్షం పొందినస్వామి మా గురువు.'

'ఆయన ఇప్పుడెక్కడున్నారో ఎరుగుదువా?'

'వారు అవతారం చాలించి చాలాకాలమైందిగదండీ!'

'ఇప్పుడెక్కడే ఉన్నారట.'

'అరె పిచ్చి తిమ్మానియ్యా! ఇంకా ఇక్కడే తిరుగుతున్నాడూ!' అని సీనయ్య స్వగతం.

'ఆయనను గాని నీవు చూడాలనివుందా యిప్పుడు?'

'వదులెండి. నన్ను చూడగానే మీతో పీకేశా రాడీలు చెబుతాడు.'

'మరి మోక్షం కావాలన్నావే! అంతటి మెనకోరికకు తగినట్టేవుందా నీప్రవర్తన?'

'అదేమిటండీ అలాగంటారు! బతుకంతా రామకీర్తనగా గడిచిన మహాసుభావుణ్ణని నన్నందరూ ప్రశంసించారు. ఒక రోజైన పర్వాలుగా ద్రాగాను నామీద. ఎన్ని చెప్పను నేను చేసిన పుణ్యకార్యాలు! రామమందిరం ప్రతిష్ఠచేశాను పదిసారు రామాయణం పారాయణ చేశాను. రామకోటి రాశాను, ప్రతిశనివారం రాంభజన కానీ ప్రతియేడూ శ్రీ రామనవమిఉత్సవాలు కానీ సప్తాహాలు కానీ నవరాత్రులు కానీ హరికథలు భాగోతాలు, సంతర్పణాలు...

'ఊఁ ఫుల్‌స్టాప్' అని గర్జించాడు దయార్త్య శేఖరుడు-'ఆ పేరు చెప్పి ఎంతమంది డబ్బు కాజేశావో అది చెప్పు ముందు'

'అన్నీ అబద్ధం. నేనేం చేసుకున్నానూ! నా అబ్బాయికి సాక్షాత్తూ ఆ శ్రీ రామచంద్రుడి పేరుపెట్టి వాడికిచ్చేశానదంతా'

'అహో అలాగా! సరే ఇంతకీ నీకు నిజంగా మోక్షం కావలిసి?'

'అందుకు సందేహమా ప్రభూ! దయచేసి వెంటనే యిప్పించండి. కావలిస్తే రాసిస్తాను'

'సరే అనుగ్రహించాం పో'

'మహాప్రసాదం! ధన్యోస్మి' అనేసి మళ్లీ ఎందుకోగాని బుర్రగోక్కుంటూ 'సరేగానండి ఒక్క మనవి. అమోక్షం అన్నది ఎలాగుంటుందో కాస్త సెలవిస్తారూ?'

'మోక్షమా! నీ మొహంలా వుంటుంది! మరి నీకు జన్మవుండదు. స్వర్గనరకాలుండవు'

'అఁ! మోక్షమంటే మరిఅదేనా? పోయిగా సుఖంగా వుండమా!'

'సుఖ మేమిటయ్యా నీ మొహం! అసలు నువ్వే వుండవు. ఈ సృష్టిచిత్రాలో నీ పేరు అసలు నమోదుకాబడినట్లే శుభ్రంగా చెరిపేస్తారు'

'అయ్య బాబోయ్! నాకా మోక్షం వద్దు. దయచేసి పునర్జన్మ అనుగ్రహించండి. మళ్లీ మా వూళ్ళోనే పడెయ్యండి నన్ను.'

'అరె భడవా! నీ పాపానికి అంత మాదాపుడి లేదా! అయితే రా. మా వూరి రామకోవెల వెనకవున్న పాకీ తోటలో కోతివై పుట్టు'—అని ప్రభువారి తీర్పు అయిపోయింది—అలాగు రాగానే దండధరులు వచ్చి తెల్లబోయి చూస్తున్న సీనయ్య నీడ్చుకుపోయారు.

* * *

'పరమహంస పరివ్రాజకాచార్య... శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద స్వామీ వారి రాక'—

ఎవరూ వచ్చిన జాడలేదు.

భటుడు మళ్లీ 'బహాపరాక్' చెప్పాడు.

ఇదుగో భటులవెంట ఈడిగిల బడుతూ వచ్చాడొక వ్యక్తి. మంచి నిషాలో వున్నాడు స్వామి.

'ఏమి స్వామీ వచ్చారంతే! తేడా ఏమిటి?'

'జై సీతారాం! ఎవరువారు మా ధ్యాన మంత్రను భంగం కలిగిస్తున్నారు?'

'కళ్లు మూసుకున్నావా కంతలో సత్తు పట్టలేదా స్వామీ!' అని కంచు గంటలా ప్రతిధ్వనించిం దొకం.



# ★ యద్భావ్యం తద్భవతి ★

‘చిత్తం చిత్తం. క్షమించండి. ఏదో ధ్యానంలో వుండిపోయాను. ఎంతమాట! తమ కంఠం ఒకసారి వింటే మరి మరిచిపోగలమా ప్రభూ! ఒక్కసారి విన్నానో లేదో తారకమంత్రం లా మా శిష్యుడు సీనయ్య రాం భజనలా తమ కంఠస్వరం నా కర్ణపుటాల్లో మారు మ్రోగుతూనే వుంది. ఇన్నాళ్ళకేమిటి ప్రభువ్వారికి నా మీద యిలా అనుగ్రహం పుట్టుకొచ్చింది. సమాధిలో వున్న నన్ను అమాంతం లాక్కొచ్చారు. ఏమిటి సెలవు?’

‘మీరు చచ్చి పదేళ్ళయినా ఇప్పటికి మాకు తీరుబాటైంది మిమ్మల్ని పరామర్శించడానికి’.

‘చిత్తం నేనెక్కడికి పోతాను. మీ లోకపు పాలికాపును. మీ చెప్పుకింది చెమ్మను. నిరంతరమైన తపస్సుచే కృశించి వున్న మా శరీరం భరించలేని శిక్షలు విధించకుండా కాలిస్తే ఏముందో మాకో పెట్టి ఒక్కసారే మమ్మల్ని కడతేర్చండి.’

‘ఎన్నిసార్లు చస్తావయ్యా! అయినా ఏమ్కొందు ఇమ్మన్నావు నీవు? నల్లమందు తెప్పించనా?’

‘ఏమన్నారు ప్రభూ! నల్లమందా! ఎన్నాళ్ళకు విన్నాను నా ప్రియురాలి పేరు! రామనామస్మరణ చేసినట్లుంది. నిజంగానా ప్రభూ! రోజుకో పావుతులం మంజూరు చేయించండి. చాలు. ఎన్నాళ్లయినా మీ పాదాలదగ్గిరే పడివుంటాను. లేదా మళ్లా మా భూలోకానికి తోలెయ్యండి. ఇంకా మా శిష్యుల్ని చాలా మందిని తరింపజెయ్యవలసి వుంది.’

‘ఇప్పుడిప్పుడే ఒకడు తరించాడు—మీ సీనయ్య’

‘ఏమిటీ! వాడొచ్చాడా ఇప్పుడు. అవునవును. వాడెలాగూ ఇక్కడకు తప్పక వస్తాడనుకుంటూనే వున్నాను’

‘అయితే స్వామీజీ! ఇంత వచ్చినా నందు లిదివర కెందుకలా వ్యవహరించారు? ఆ నిరంతర పంచమకార పరాయణత...’

‘అదా ప్రభూ! అదంతా పూర్వాశ్రమం. ప్రస్తుతం ఆ సంగతి మీ రడక్కూడదు, నేను చెప్పకూడదు.’

‘సంజాయిషీ చెప్పుకోవలసిన అవసరం వచ్చిందిప్పుడు మీకు. మర్యాదగా చెబుతారా? చెప్పించమన్నారా?’.

‘అంత శ్రమెందుకు ప్రభూ మీకు. ఇదిగో మరెందుకు. యథార్థం చెప్పేస్తున్నాను. అవధరింపుడు. పెద్దలు జగత్తు మిథ్య, జీవితం అశాశ్వతం, ఆ భోగాలూ అవీ నశ్వరాలన్నారు. అందుకని అశాశ్వతమైన జీవితం జీవించదలచుకొన్నప్పుడు ఆ అశాశ్వతమైన భోగాలనుభవించేస్తే అక్కడికి చెల్లు అయిపోతుంది. రేపు మనం ఉండడం ఖాయం కాదని యావజ్జీవితం ఉప్పుటెంకలా మాడాలన్నారు మహర్షులు. రేపు మనం ఉండడం ఖాయం కాదు కాబట్టే వీలైనంత త్వరలో వీలైనన్ని భోగాలనుభవించెయ్యాలని మా ఆశయం. భోగాలు క్షణభంగురాలన్నారు. మరి వాటి నొక్కొక్కటే క్షణ క్షణం అనుభవించేసి భంగురాలుగా చేసెయ్యాల్సిన బాధ్యత మామీదా వుందని భావించాము మేము. ఇంతకూ జగత్తు మిథ్య అన్నారు గదా పెద్దలు. మరి మిథ్యా జగత్తులో వున్న భోగాలూ మిథ్యకాక ఏమవుతాయి? జగత్తు మిథ్య అన్నవారు మా అనుభవాన్ని మాత్రం సత్యంగా ఎందుకు పరిగణిస్తారో బోధపడదు...’

‘వత్సా! సంతసించితిమి నీ తెలివితేటలకు. అయితే మరి ఆశ్రమం ఎందుకు మధ్యలో పిరాయించేశారు?’

‘ఏం చెయ్యమన్నారు ప్రభూ! ఉన్న ఆస్తి అంతా హారతి కర్పూరంలా హరించి పోయింది. వ్యసనాలు మాత్రం మిగిలి పోయాయి. మళ్ళ మగ్యావ అయినది, మనకి కలిసివచ్చేది అయిన ఓవాలకం ఎత్తాలి గదా. ఇంతకూ నేనూ చేసినదేముంది! చేతనైనంతమట్టుకు ఆత్మారాముడి సేవ చేసుకున్నాను. ‘ఆనందో పరబ్రహ్మ! అహం బ్రహ్మాస్మి!’ అద్వైతం తప్పంటారా? అంతా భగవల్లీల! వాడు ఆడించినట్లల్లా ఆడేను’


‘మీ పూర్వాశ్రమంతో నే నాకు కొంత సానుభూతి వుంది. ఈ తిర్యాశ్రమంతో సమేమిరా లేదు. సరే మీకూ మోక్షమే కావాలా?’

‘ఏం ప్రభూ మా సీనయ్య అడక్కోలేదా? వట్టి బాగులవాడు! నాకు మాత్రం మోక్షం వద్దుబాబూ! దాని సంగతి నాకు బాగా తెలుసు. ఇప్పుడప్పుడే నామీద అంత అనుగ్రహం చూపించకండి.’

‘అయితే మీకు పునర్జన్మ కావాలా? ఏం జన్మ కావాలో కోరి చూడండి.’

‘మీ సెలవైతే ఆ మందేదో మంజూరు చేస్తే ఇక్కడే పడివుండడానికి నాకేమీ అభ్యంతరం లేదు. కాని నాకు జన్మన్నదే తప్పకపోతే అమెరికాలో ఒక పెద్ద సంపన్నుడిగా వేసి పడెయ్యండి’.

★ డిస్పెంసాల్
కుసుమ, బహిష్టు నొప్పులకు
అద్భుతముగా పనిచేయును
వివరములకు – AGENTS
R.K. BROTHERS
4/27, RAJAHMUNDRY.



'మరి యిందాక శిష్యుల్నింకా తరింప చెయ్యవలసి వుందన్నారు'

'అదేదో మాటవరస కన్నాను. వెధవలు రోజుకో వల్లమందుమాత్ర యివ్వడానికేడిచేవాళ్ళు! అయినా ఈసారి మరి మతం జోలికి పోదలుచుకోలేదు. పెద్ద పెట్టుబడిదారి రాజకీయవాదిగా అవతారం ఎత్తాలనుకుంటున్నాను ... ప్రభూ ఒక చిన్నమాట అడుగుతాను మరేం కోప్పడకండి. ముఖమాట పడుతూ నే అడిగేస్తున్నాను క్షమించండి... నాకూ శ్రీమన్నారాయణమూర్తి వారిలా నా యిష్టం వచ్చిన అవతారం, ఒక్కటంటే ఒక్కటి ఎత్తే అధికారం యివ్వించగలరూ—విష్ణుమూర్తులవారు శంఖుచక్రాలు పట్టుకోనక్కరలేకుండా అసలు వారు శేషపాన్పు దిగనక్కరలేకుండా, శివుని మూడు కన్నూ మూసుకుపోయేటట్టు, బ్రహ్మదేవుడు దీర్ఘనిద్రపోయేటట్లు మరి మితిమీరిపోయిన ఈ భూలోకం సంగతి చిటికెలో చక్కబెట్టుకుని వస్తాను. ఒక్కసారి...'

నన్ను మీ ఏజెంటుగా పంపించి చూడండి ఏం చేస్తానో!

'ఉదరిపావు! అక్కడ యమలోకంలో బుర్ర పెట్టి భూలోకంలోకి చూసే నీలాంటి ప్రబుద్ధులు చాలామంది వున్నారులే పాలిటిషియన్సులో, మినిష్టర్లలో, సైంటిస్టులలో. నువ్వూ వాళ్ళతో చేరతానంటావా వెళ్ళు. అలాగైతే ఈ జన్మతో సరి నీకు జన్మరాహిత్యం అనుగ్రహిస్తాం. అయితే అది మోక్షమనుకొనకు నీకు జన్మ వుండదు, మోక్షం వుండదు. కాని సర్వదా ఇక్కడే యథాప్రకారం వుంటావు.'

'ఎందుకు ప్రభూ నాకీ పురాకులన్నీ ఏదో ఇందాక నేను కోరినట్లు అమెరికాలో ఒక పెద్ద సంపన్నుడిగా చేసి పడెయ్యండి. తరవాతి సంగతి చూసుకుందాం.'

'సరే పో అనుగ్రహించాం. అయితే జన్మంతా నీకు ప్రబలమైన జీర్ణకోశవ్యాధి వుంటుంది'—

ప్రభువారి తీర్పు అయిపోయింది. స్వామీజీకి అప్పుడే కడుపునొప్పి ప్రారంభమైంది. దండధరు లీడ్చుకుపోయారు.

* * *

'గ-భా-వ మంగతాయారమ్మ'—ఆమె విసవిస వచ్చింది.

'బాబూ ఈ గ-భా-వ బిరుదం మరి భరించలేను. ఒక తాతగారిని కట్టుకొని పదహారేళ్ళకి ముండమోసి పాతికేళ్ళ పైచిలుకి బిరుద భారాన్ని మోస్తూవచ్చాను.'

'అయితే ఏం కావాలంటావు?'

'నాకన్నా కనీసం అయిదారేళ్ళ చిన్నవాణ్ణి భర్తగా అనుగ్రహించండి.'

కొంతమందికి సరిగ్గా కోరికలు కోరుకోవటం కూడా చేతనవటంలేదని ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు ప్రభువు.



ధాన్యలక్ష్మి ఆరాధన

—చిత్రం : పూర్ణానందశర్మ]

'మరి ఆ చిన్నవాడు చిన్నవాడిగానే మీరుండగానే చనిపోతే'

'ఏమో బాబూ నా కదంతా తెలీదు. పూర్వసువాసినీత్వయోగం మాత్రం మరి పట్టకుండా చూడు. ముసిలాడితో దీర్ఘసువాసినీత్వం అంతకన్నా వద్దు. కావలిస్తే ఒక జన్మంతా కన్యగా ఉపోషవాసం చేసాను.'

'గత జన్మలో మీ జీవితచరిత్రంతా పరిశీలిస్తే మీ కోర్కె సమంజసంగానే వున్నట్టు తోస్తుంది. నిత్య సువాసినిగా సినీతారవై పుట్టు.'

అయిపోయింది తీర్పు. అవాకుగా తేడా తెలీని భటు లిద్దరామెను సగౌరవంగా తోడుకుని వెళ్ళిపోయారు.

* * *

'శేషమ్మ కుటుంబరావు'—

'స్వర్గాని కెళ్ళినా సవతిపోరు తప్పనట్లు నా పేరు కింకా ఈ తోక పోలేదూ!' అనుకుంటూ వచ్చిందామె. ఆమె వెంటనే కుటుంబరాయ కవిగారు కూడా వచ్చారు.

'నాకు మరి కవిభార్యగా తప్ప మరే జన్మయినా సరే అనుగ్రహించండి'

'ఏం'

'ఆయన నన్ను నానా కాల్చుకు తిన్నాడు'

'అయితే వచ్చే జన్మలో మీ భర్తని కాల్చుకు తినండి. ఆయన భార్యగా ఫలానీ ఊళ్ళో మహిళామండలి కార్యదర్శినిగా మీకు జన్మ అనుగ్రహిస్తున్నాం'

'మరి నేను ముందుపుడితే అతని కన్నా పెదదాన్ని అయిపోనూ?'

'పరవాలేదు. అయినా మీకంటే వచ్చే

# ★ యద్భావ్యం తద్భవతి ★

పోదు. అయినా మీరు కాలేజీ గరల్ కూడా కాబోతున్నారు కాబట్టి వయస్సు ప్రసక్తి రాదు.'

'అవునుగాని బాబూ అడగ మరిచాను. మళ్లా నేను ఈయన భార్యనే కావాలి?'

'ఈయనే మీ భర్త అయితే నేం? ఈయన్ను ప్రాక్టీసులేని ప్లీడరుగా ఉత్పాదనను చేసి పడేస్తాం. అయినా మరికవిత్వం చెప్పడని మీకు హామీ యిస్తాం.'

'మరి ఆయనకు ప్రాక్టీసు లేకపోతే మహిళా మండలి కార్యదర్శినిత్వం నేనెలా వెలగబెడతానండీ.'

'ఫరవాలేదు—శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు! మీ బుద్ధికుశలత వల్ల ఆ తకరారు లేకుండా చేసుకోగలరు.'

'అన్నట్టు మళ్లా నేను ఆడజన్మే ఎందుకు ఎత్తాలి?'

'మరి ఆ సంగతి అడగరేం? పోనీ పిరాయించేస్తాం. మీరే భర్త, ఈయనే భార్య. ఏమండీ కుటుంబరావుగారు! అలా నిర్ఘాంతపోయి చూస్తారేం!'

'చూస్తున్నాను చూస్తున్నాను. వినక అయింది చాలక ఈ జన్మలో నాకిది అద్భుతంగా మొగుడై కూచుంటుందా! అనిచూస్తున్నాను. దీని సంగతాని కబురూ ఇదినూ! అయ్యా మా యిద్దరికీ ఎందుకీ తగులాటం? ఇప్పటితో యీక తెగతెంపులు చేసెయ్యరాదూ!'

'అదేమిటండీ. నిత్యమూ దెబ్బలాడుకుంటూనే డెబ్భైయేళ్లు నిక్షేపంగా కాలక్షేపం చేసిన పుణ్యదంపతులు మీరు విడిపోవడం బాగుండలేదు సుమండీ' అని మధ్యలో చిన్న పాడివేశా డమాత్యశేఖరుడు.

'మీదయ మీ కాలాగుతో స్త్రీ అలాగు చెయ్యండికాని నాకు కవిత్వం చెప్పే యోగ్యతమాత్రం తప్పిపోకుండా చూడండి' అన్నారు కుటుంబరావుగారు.

"మీకు కవిత్వంమీదవున్న మమకారానికి చాలా హర్షిస్తున్నాం. తప్పక మీరొక గొప్పకవయిత్రి అవుతారు'

'మరి నామాట' అంది శేషమ్మ.

'ఫలానా కవయిత్రి కాంతమ్మగారి మొగుడు'

'అంతేనా మరి జన్మంతా నాకో వ్యక్తిత్వమంటూవుండదూ?'

'ఈ జన్మకు మీ కథ సశేషం. అదే విశేషం. ఇకవెళ్ళండి'—

* * *

'శ్రీమతి శిరోమణీ!'

ఆమె వస్తూనే 'అయ్యా నాపేరు శిరోమణి. అసలు నేను పతివ్రతా శిరోమణిని. అగ్నిహోత్రంలా చాలా పవిత్రంగా బతికిన దాన్ని...'

"సరేగాని మీరు మా చిత్రగుప్తుడికి ప్రమోషను రాకుండా శపించగలరూ?'

'అదేమిటండీ నాతో పరాచకాలాడుతున్నారు!'

'మీరు విధిలేక జన్మంతా ఒక్క పతితో కాలక్షేపం చెయ్యడమే పాతివ్రత్యం అనుకుంటున్నారు. రక్షించి మీరు అన్నట్టు జరగలేదు కాని ఆయన్ను మీరు పెట్టని శాపనార్థం లేదు. అది సరే కాని ప్రకృతం మీ కోరిక ఏమిటి?'

'నాకు మరి పునర్జన్మవద్దు. స్వర్గవాసం కటాక్షించండి.'

'తప్పు తప్పు. మీబోటివారలాంటి కోరికలు కోరకూడదు. అక్కడ మీరు మైలపడిపోతారు. మీ పవిత్రత మరీ బాగా పాకాలంటే వెళ్ళి కృష్ణారాయపురాగ్రహారంలో అగ్నిహోత్రావధాన్లుగారి యింట రుబ్బుపొత్రంగా అంటే బాలవితంతువుగా ఒక జన్మ గడపండి'—

ఆడారి భటుడొకడామెను తోడుకొని వెళ్ళిపోయాడు.

* * * *

'సుమిత్రా—ప్రేమశ్రీ ఉభయులూ'—

ఒక కాలేజీ స్టూడెంటు జంట—పాపం ఇద్దరూ ప్రణయప్రబంధ రచన కుపక్రమించి కృత్యాద్యవస్థనధిగమించకుండానే 'అభ్యుదయ పరంపరాభివృద్ధిగా' ఆగిపోయి ఎడమొగమూ పెడమొగమూనై ఒక రైలు ప్రమాదంలోమాత్రం ఏకీభవించి వచ్చారు. అందులో ప్రేమశ్రీ గ్రంథకర్త.




అది అతని 'కలం పేరు!

ప్రేమశీలా ప్రభువు—

'నువ్వేమైనా ప్రేమించావుకదూ'

'ఏం అది ఒక నేరమే!'

'కాదోయ్ అడిగిన మాటకు సమాధానం చెప్పు'


'నేను ఈమె నేనన్నా మాటేమిటి? చాలా మందిని ప్రేమించాను. ఈమెను నేనన్నా మాటేమిటి? చాలామంది ప్రేమించారు. ఈమె నన్నేనన్నా మాటేమిటి? చాలా మందిని ప్రేమించింది. ఈ విషయంలో మాత్రం ఆమె, నేనే కాదు మాలో చాలా మంది విశాల హృదయులు'

'అబ్బ అది కాదోయ్ నువ్వామెను నమ్మించి దగా చేశావుట. దానికి నీకేం శిక్ష విధించమంటావు'

"నేనే నేమిటి చాలామంది దగా చేశారామెను. ఈమె చాలా మందిని దగాచేసింది. దానికేం చెబుతారు?"

'అది ప్రత్యేకంగా వాళ్ళకి విధ్యుక్తమైన శిక్షగురించి ఆలోచించేటప్పుడు చూసుకుంటాం. ముందు నీ నేరానికి నువ్వు శిక్ష అనుభవించక తప్పదు. అది సరేకాని నువ్వామెనెందుకు దగా చెయ్యవలసి వచ్చిందో కారణం చెప్పగలవా?'

'అసలు మాలో మేము ఒకరి కొకరం దగా చేశామని అనుకోమండి. తాత్కాలికముగా అనుకున్నా అదే జీవితాంతం పట్టించుకోము. మరెక్క మీ రెందుకూ పట్టింపు?'




'మీ ఉభయుల్లో ఎవరూ పట్టించుకోకపోతే మాకూ విపట్టింపులు వుండవు. ఈమె పట్టించుకుంది కనక నే నీ అంతవాడిని ఇలా నిలదీసి అడగవలసి వచ్చింది.'

'నే నెరిగినంతమటుకి చాలా మంది ఎప్పటి కయ్యది ప్రస్తుత'మప్పటికి...నవ్వుతు పోయే రాపులులే. అందుకే ఈమెకూడా అలాంటిదే అయివుంటుం దనుకుని నేనూ అందుకు తగినట్లే ప్రవర్తించాలని అలా చేశాను.'

'అబ్బో లా స్టూడెంటువా? లాజిక్కు స్టూడెంటువా వాయనా నువ్వు!'

'ఏదీకాదు. సాహిత్యం చదువుతూ మానేసి తత్త్వశాస్త్రం అభ్యసిస్తున్నాను.'

'అలాగా. కాని తప్పనాయనా! నీకు లోకజ్ఞతరొండల నిశితమైన చూపువుందికాని ఇంకా తగినంత అనుభవశాలివి కావు. ఆరకం అనుభవం తగుమాత్రం వున్నా, గ్రంథకర్తవే అయినా ఇంకా ఆ అనుభవం ఒంటబట్టలేదు. నిజంగా లోకంలో చాలా మంది చెడవాళ్ళే అని మనం అనుకొన్నా, గ్రహించినా అది మనఅభిప్రాయం మట్టుకే గాని లోకులతో వ్యవహారంచేటప్పుడు అందరిరొండలా మనం ముందుగానే అలాంటి అభిప్రాయాన్ని కార్యరూపంలో వ్యక్తం చెయ్యకూడదు. అదీగాకపోని మాటవరసకి నువ్వన్నదీ నిజమేననుకుందాం కాని ఓనువేళ నీలాంటివాళ్ళ సంఖ్య ఎక్కువ కావడం వల్లనే వాళ్ళు కూడా అలా తయారవాలని వచ్చిందేమోనని ఎప్పుడన్నా ఆలోచించావా? స్త్రీ హృదయం చాలా గంభీరం నాయనా!'

'ఏమిటి మా చెంగల్రావుపేట మాతుల కన్నానా?'

'అదిగో మళ్ళా నీధోరణే నీది. ఊహిస్తుంటున్నావుగదా అని చాలా స్వతంత్రంగా మాట్లాడుతున్నావు. అదంతా ధీరత్వమే అనుకుంటున్నావు. కాదు సగం మాత్రమే. సగం తెంపరం. నీ ధీరత్వాన్ని అభినందిస్తాను. తెడసరం గర్హిస్తాను. స్త్రీ హృదయాన్ని అర్థంచేసుకోవాలంటే చాలా కృషీ సహనం అవసరం. ఏకకాలంలో మన మెదడూ, హృదయమూ రెండూ కలిసి పని చెయ్యాలి. మన హృదయ మొక్కటే పని చేస్తే అందులో మాధుర్యాన్ని చవి చూడవచ్చు కాని సత్యం అంతుపట్టదు. మనం మెదడొక్కటే వినియోగిస్తే ఆ సత్యమేదో అంతుపటవచ్చు కాని మాధుర్యం అందదు. ఒక్క స్త్రీహృదయ రహస్యం ఊచముటగా ఎరిగినవాడు ఆ పురుషుని జన్మ చరితార్థమైనట్టే. నీకీ జన్మలో అలాంటి అవకాశం ఒకటి ప్రసాదిస్తాను. గత జన్మలో సంసారంలో భాగస్వాములు కాలేకపోయిన మీ యుభయులూ ఈ జన్మలో వ్యాపారంలో భాగస్వాములైతే అప్పుడు కొంత నీకు స్త్రీ హృదయం అంతుపడుతుంది. ఇద్దరూపోయి రాజధానిలో తప్ప రావద్దిమంతటా మద్య నిషేధ చట్టం అమలు జరిపే ఆంధ్ర ప్రజా ప్రభుత్వ రాజధాని హైదరాబాదులో లాయింటుగా ఒక బ్రాందీ షాపు పెట్టుకోండి'—

ఇద్దరూ కిక్కురు మనకుండా వెళ్ళిపోయారు

* * *

'సుబ్బారాయుడుగారూ, ఉరవుగండ భేరుండంగారూ?'—

ఆయన పాపం అతి దీనవదనంతో ఆకాశం కేసి చూస్తూ ప్రవేశించారు. దీనంగావున్నా కళ పెట్టిన భటుణ్ణి 'అదేమిటోయ్ అలా పిలుస్తావు కవిగండభేరుండని అన్నది నా బిరుదైతేను' అని గదమాయించారు.

'ఆ( చూడండి సుబ్బారాయుడుగారూ, పరాకు చిత్తగిస్తున్నట్లున్నారు! పాపం చెప్పుకోదగిన పాపా లేవి మీరు చేసివుండలేదు. మీరు పాపాలు చెయ్యడం అసలు చేతకాదు. సాహిత్య అకాడమీ మెంబరులైయుండి ఒక్కి పూర్తయినా చేయించుకోలేని మీకేం పాపం చెయ్యడం చేతనవుతుంది! మీకు పునర్జన్మలేదు, స్వర్గనరకాలు లేవు. ఉరికే గగనంలో అలా విహరిస్తూ వుండండి'

'పోనీ స్వర్గాన్నొకసారి చూపించేసి వదిలెయ్యండి, అక్కడే ఓ అడవిలోనో గుహలోనో.'

'మీరు స్వర్గం పొలిమేరల్లోకి వెళ్ళడానికి వీల్లేదు. అయినా మీ కెందుకండీ స్వర్గం. మీ కవులు సృష్టించుకొన్నదే స్వర్గం. మీ రెక్కడ సంకల్పిస్తే అక్కడే ఓ స్వర్గం అవతరిస్తుంది'

'ఏమిటో మీ మాటలు నా కర్థంకావడం లేదు. నా కవిత్వంలాగే అయోమయంగా వున్నాయి'

'పోనీ స్వర్గంలో మిమ్మల్ని జైల్లో పడేయించమన్నారా?'

'వద్దు మహాప్రభో వద్దు స్వర్గ కారావాసంకంటే నరకంలో స్వేచ్ఛావిహారం నయం.

'అయితే పొండి గగనంలో గండభేరుండ పక్షిగా'—అంతే తక్కున సుబ్బారాయుడు గారు అయిపోయారు పాపం పక్షి!

'ప్రొఫెసర్ కోరికే,—

ఆయన కళేబరాన్ని దున్నుకుంటూ వచ్చాడు. ఆయన నిలుచోటాని కాయాసపడుతూ వుంటే ప్రభువుల కనుసన్న ఒక భటుడు కుర్చీలో వేశాడు.

'హలో ప్రొఫెసర్! మీకేదో అన్యాయం జరిగిందట!'

(47 వ పేజి చూడుడు)

# ★ యమద్వారం తప్పవతి ★

(29-పేజీ తరువాయి)

'యస్ యువరానర్! నాకు స్వర్గంలో ఇంకా ఎక్స్‌టెన్షన్ కావలసివుంది. మీ అధికారులిచ్చారు కారు'

'మీకు పక్షికి పూర్తయిపోయిందనుకుంటాను'

'అప్పటు మాకారా పక్షి పూర్తయింతే జ్ఞాపకం వచ్చింది. నాకు పశ్చాత్తాపం కూడా జరగవలసి వుంది. నా విజ్ఞానంతో ఎంతో లోకోపకారం చేశాను. కాని లోకం గుర్తించిందికాదు. 'వెధవలోకం'!

'ఏమి యిప్పుడు మీకు పశ్చాత్తాపం జరగక పోతే ఏం త్రుటి మునిగిపోయిందే?'

'ఓ మైగడ్ గాడ్! తలమానికమైన వాండరికీ జరిగిపోతున్నాయి పశ్చాత్తాపాలు!' 'ఓ అదా సంగతి పోనీ మీ పోటీదారికి అలా జరక్కపోతే మంచిదే గదండీ, జరిగితే మీరూ వాళ్ళలో జమ అయిపోతారు. అది సరే. ఎక్స్‌టెన్షన్ అన్నారు. మీ కిప్పుడెవరైనా నిండేయి కదా!'

'అవును ఇదివరకటిలాగు ఏక్స్ అయితేళ్లకాకుండా మాకిప్పుడు అవకాశం కైదు మెంటు. మరి అయితేళ్ళకి నాకా ఎక్స్‌టెన్షన్ ఇవ్వవచ్చునని స్టేండింగ్ ఆర్డర్స్'

'ఇది వరకు ఏక్స్ అయిదుకి రిటైరు మెంటు + అయిదేళ్లు ఎక్స్‌టెన్షన్ అన్నప్పుడు అరవై వరకు స్వర్గంలో వుంటే చాలు వనుకున్నారు. ఇప్పుడా ఆకే మరో అయిదేళ్ళు ఎగ్రాబుతోందన్నమాట. అక్కం తెక్కడరెండి. ఇంతకీ బాగా గణించుకున్నారు. మీకు పీరిక తగ్గిపోయిందనీ, చిన్నవాళ్ళకి అవకాశం ఏర్పడుతుందని మానేసివుంటారనుకొన్నారా.!

'నా కన్నా పట్టి యువతి కేశలం కంత వుంది కిప్పలేదు!'

'పరే మీకు ప్రస్తుతం మనస్సు శ్రీమితం గాలేదు. ఇక్కడే కాస్సేపటూ విశ్రాంతి తీసుకోండి. ఇక్కడ మీకు అక్కరలేదను కున్న ఎక్స్‌టెన్షన్ చాలా ఇస్తాం'—

ప్రొఫెసరుగారిని స్వర్గంలోకే తోసుకు పోవలసివచ్చింది.

* * *

'కంట్రాక్టరు గంగులూ'—

'చిత్రం చిత్రం'

'ఏమిటి నీ సంగతి'

'చిత్రగించవలెను'

'ఏమిటి?'

'చిన్న మనవి'

'ఏమిటది?'

'మానవుల్ల స్వర్గం సంగతి ఏమీ బాగులే దనిపించింది. కొత్త స్వర్గం నిర్మించడానికి కాక దక్కని ప్లాను తయారుచేశానండి'

'అప్పుడే ప్లాను వేశావన్నమాట! ఇది మాకోసకాలంలో కూడుని చేసిన పనేనా?'

'చిత్రం'

'ప్రస్తుతం స్వర్గపునర్నిర్మాణం అవసరం మనకేమీ లేదు. అక్కడంతా ఖాళీ, ట్రాఫిక్ బాగా తగ్గిపోయింది. కొద్దిమంది అక్కడికి వెళ్ళవలసినవాళ్లు వున్నా మన లోకంలో మజిలీచేసి వెళ్లవలసిందే. మళ్లా ఇక్కడనుంచే మరో ప్రస్థానం. ఈ లోకం అంతకంత కిరకటమై పోతోంది. ఇక్కడ వదుపాయాలకుగాను వెంటనే ఒక దక్కని ప్లాను తయారుచేసి యియ్యి.'

'చిత్తం. అసలు సంగతి సందర్భం అదీ చూసుకోడాని కొక్కసారి స్వర్గం వెళ్ళి రావాండి. అక్కడ కూడునే దక్కగా ఒక పంచవర్ష ప్రణాళిక తయారుచేసేస్తాను.'

'మన్వలా మైరు కొట్టడానికి వీల్లేదు. స్వర్గం ప్లాను యూప్రింటుగూడా నీకు చూపిందం. ఈ లోకం ప్రాకారం దాటకుండా లోకమంతా నడిచి తిరిగి వెంటనే అసలు జరపడానికి తగినట్లాను ప్రాపించి నీకుంభీపసం బసలోకి పుణ్యపో.'

'అదేంటి బాబూ. నేను ప్లాను వెయ్యడంలో, అది అసలు జరిపించడంలో అరితేరిన వాడిని. నా నేర్పంతా వ్యర్థం అయిపోదా?'

'అందుకే నిన్ను శాశ్వతంగా మా ఆస్థానిగా నియమిస్తున్నాం వెళ్ళు.'

* * *

ఆ వేళకి ప్రభుత్వాదు సభ చాలించి లేచారు.

ఇక అక్కడ నేనూ చిత్రగుప్తుడూ వున్నాం.

ప్రభువు నన్ను చూసి 'ఓ మన్వటోయ్! నువ్వేమిటి ఇలా వచ్చావు అకాలంగా. ఇంతసేపూ ఇక్కడే వున్నావన్నమాట! నీకేం గావాలేమిటి' అని ఎరిగి నట్లు భుజంతట్టి పలకరించి యోగక్షేమం చేశారు.

నేను వినయంతో అయిన అలాగు అడిగేక గొప్పగా ఏదో చెప్పాలిగ్గాదా అని 'నాకు జీవితంలో ఎప్పుడూ పశ్చాత్తాపంమీద కోరికా, స్వర్గంలో ఎక్స్‌టెన్షన్‌మీద కోరికా అవసరం కలగకుండా మాత్రం అనుగ్రహించండి చాలు' అన్నాను.

'ఓస్ ఇంతేనటోయ్. పరే నువ్వు వక్షి పూర్తి కాకుండానే వచ్చావు' అని అభయ హస్త మిచ్చినట్లు మరోసారి భుజం తట్టారు.


అంతే పక్కన తెలివొచ్చింది.

మారామణాలకావాకాకా
మంచిర్ల జీవితమ్లలో
పాలంకరించిన అహంకారం
మహాంధకారం.
శివరాత్రి జాగరం 'శవోహం'లో నీడ
మైంది
పవకారిత్ర ప్రబోధం కలిగింది.
ఆ వెలిదిలో కలకరిగిపోయింది.
తెలుపుల మబ్బుల్లో
తళుగా
అలల అలల బాకాగా అలకోలగా
అహం వచ్చింది.
నేను లేదాను. ★


## అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX— ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణముల వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904) మలక్‌పేటబిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్ వద్ద, హైద్రాబాద్-2.(దక్కన్) P. A




పోల ఏజెంటు. దాదారు కో, 86, వైపప్ప నాయకన్ వీధి మద్రాసు-1